ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శనివారం, జూన్ 13, 2026

# దంచికొడుతున్న వానలు... ఆ జిల్లాలకు రెడ్ సిగ్నల్!




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 13:** తెలంగాణ జనానికి వాతావరణ శాఖ మళ్లీ ఒక పెద్ద హెచ్చరిక జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఆకాశానికి చిల్లు పడిందా అనే రేంజ్‌లో నాన్‌స్టాప్‌గా దంచికొట్టే వానలు పడతాయట. వానతోని పాటే గంటకు 90 స్పీడుతోని ఈదురుగాలులు కూడా సుడులు తిరుగుతాయని ఆఫీసర్లు అంటున్నారు. ఈ తిప్పల వల్ల హైదరాబాద్‌తో పాటు చాలా జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లు జారీ చేశారు. దక్షిణ తెలంగాణలో నడుస్తున్న ఆవర్తనం వల్లనే ఈ వానల రచ్చ మొదలైంది. ఇయ్యాల్నే కాదు.. రేపు (ఆదివారం), ఎల్లుండి (సోమవారం) కూడా గిట్లనే వానలు ఉంటాయంట...

రెడ్ అలర్ట్ (భారీ వానలు – ఉరుములు, మెరుపులు): సంగారెడ్డి, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలు.ఆరెంజ్ అలర్ట్ (మోస్తరు నుంచి భారీ వానలు): మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలు. ఎల్లో అలర్ట్ (ఈదురుగాలులతో కూడిన వాన): వికారాబాద్, నారాయణపేట్, మహబూబ్‌నగర్, సిద్దిపేట, జనగామ, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు.కాగా.. వానలు దంచికొట్టేటప్పుడు పొరపాటున కూడా చెట్ల కింద నిలబడొద్దు. ఏమన్నా అర్జెంట్ పని ఉంటేనే ఇండ్లకెళ్లి బయటకు రావాలె.. లేకపోతే లోపలనే ఉండాలని పర్యావరణ శాఖ గట్టిగా మొత్తుకుంటున్నది.



ఆపరేషన్ సిందూర్ స్ఫూర్తిగా ముందుకు సాగాలి.. యువ క్యాడెట్లకు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పిలుపు 2



డ్రైవర్‌గా మారిన సీఎం.. 130 కిలోమీటర్లు డ్రైవ్ చేసిన విజయ్ 2



వారం రోజుల ఫ్రాన్స్, స్లోవేకియా పర్యటనకు ప్రధాని మోదీ 2



మీరేం మనుషులురా.. 20 రూపాల కోసం చిల్లర గొడవ.. కాపాడడానికి వెళ్తే కొట్టి చంపేశారు.. 3

- దందాల మాత్రం 'నిత్య నూతనం'!
- నర్సరీ పోరగాని అడ్మిషన్‌కే యాభై వేల వరకు గుంజుడు!
- ఢిల్లీ కాన్సెప్ట్ అంటూ కలరింగ్..
- ఎంట్రెన్స్ టెస్ట్ తప్పరిసరి అంటూ బిల్డప్..
- ఇరుకు గదుల్లో గొర్లమందల్లా పిల్లలు..
- ప్లే గ్రౌండ్ లేదు, ఫైర్ సేఫ్టీ అసలే లేదు..
- టెన్త్ చదివినోళ్లతో చదువులు..
- ఆరు వేల జీతాలతో టీచర్ల శ్రమదోపిడీ.!
- పిల్లికి బిచ్చం వేయడు..దోమకు కొవ్వు తీస్తడు అంటూ సారుకు స్పెషల్ గుర్తింపు..
- ఇదీ బాగ్ అంబర్‌పేటల'భాస్కరుడి'విద్యా దందా.




# పేరుకేమో సవ్యంగా 'నవ్య.. నిత్య'..

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 13:**

బడియా గుడియా అంటే.. అక్షరాలు నేర్పే గుడే అంటారు. అది కాస్తా, అడ్డగోలుగా పైసలు నింపుకునే 'వ్యాపార సంత'లా మార్చేశారు బాగ్ అంబర్‌పేటల. 'పిల్లికి బిచ్చం పెట్టడు.. దోమకు కొవ్వు తీస్తడు' అంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన భాస్కర్ రెడ్డి తీరు. విద్యా ముసుగులో ఉన్న ఈయన పేరుకు మాత్రం 'నవ్య.. నిత్య' అంటూ సవ్యంగా బోర్డులు తగిలించి, లోపల మాత్రం పేరెంట్స్ జేబులకు నిలువునా కత్తెర వేస్తున్నాడు. ఢిల్లీ బేస్డ్ కాన్సెప్ట్ అంటూ రంగురంగుల మాటలతో, మూడు స్కూళ్లను నడుపుతూ కోట్లాది రూపాయలు వెనకేసుకుంటున్న ఈ 'విద్యా వ్యాపారి' మాయాజాలంపై 'ఇయ్యాల్టి'స్టోరీ.. !


## నర్సరీ ముక్కుపచ్చల పోరనికే రూ. 50 వేల దందా!

ఇంకా ఊహ తెలియని, ఉగ్గు పాలు తాగే నర్సరీ పోరగాని చదువుకు ఈ స్కూళ్లలో పెట్టిన రేట్లు వింటే సామాన్యుడి గుండె గుభేల్ అనాల్సిందే. చదువు కంటే ముందే 'వసూళ్ల' లిస్టు తయారు చేసి పెట్టిండ్రు..

బుక్కుల పేరు మీద రూ. 5 వేలు, డ్రెస్సుల పేరుమీద రూ. 3వేలు, క్రీడో ల్యాబుకని రూ. 5వేలు గుంజుతుండు. ఏడాది ఫీజట రూ. 40వేల బాదుడు మొత్తంగా అక్షరాలా దాదాపు యాభై వేల రూపాయలు సమర్పిస్తేనే లోపలికి ఎంట్రీ. ఇంత దందా నడుపుతూ మళ్లీ పైకి మాత్రం తామేదో తక్కువ ఫీజులకే ఇస్తున్నట్టు పెద్ద పెద్ద బిల్డప్‌లు.

## 'ఇస్రో.. నాసా..' అంటూ తీపి మాటలు!

"మీ అదృష్టం బాగుండి మా స్కూల్ మీ ముంగిట పడింది.. ఇక మీ బాబు ఇస్రో కాదు.. కాదు.. డైరెక్ట్ నాసా సైంటిస్టే!" అంటూ అడ్మిషన్ల కోసం వచ్చే పేరెంట్స్‌కు మేనేజ్‌మెంట్ తీపి తీపి మాటలతో బురిడీ కొట్టిస్తున్నారు.అసలు నర్సరీల సీటు కావాలంటే 'ఎంట్రెన్స్



బాగ్ అంబర్‌పేట సీఈ కాలనీలో నిత్య స్కూల్

టెస్ట్' రాయలంటూ పెద్ద సీన్ క్రియేట్ చేస్తున్నారు. "లిమిటెడ్ సీట్లే ఉన్నాయ్.. ఇప్పుడే బుక్ చేసుకోకపోతే సీటు దొరకదు" అంటూ బుకాయిస్తూ, కంగారులో పేరెంట్స్ అడిగినంత ఇచ్చుకునేలా మైండ్ గేమ్ ఆడుతున్నారు.

## క్లాసుల పిల్లలను గొర్లమందలా తోసేసి..

బయట బిల్డప్ చూస్తే వేరే లెవెల్.. లోపలికి పోయి చూస్తే దయనీయ స్థితి. ఇరుకు ఇరుకు గదుల్లో యాభై మంది పిల్లలను గొర్లమందలా కూర్చోబెట్టి చదువు చెప్తున్నారు. ఆడుకోవడానికి కనీసం ఒక గుంట 'ప్లే గ్రౌండ్' కూడా లేదు. ప్రమాదం వస్తే ప్రాణాలు కాపాడే 'ఫైర్ సేఫ్టీ' ఊసే లేదు. పిల్లల ప్రాణాలను గాల్లో దీపాల్లా మార్చేసి కోట్లు సంపాదిస్తున్నారు.

## టెన్త్, ఇంటర్ చదివినోళ్లే టీచర్లు.. రూ. 6 వేల నుంచి జీతాలు!

కోట్లు సంపాదిస్తున్న ఈ ఓనర్.. పిల్లలకు చదువు చెప్పే టీచర్లకు ఇచ్చే జీతాలు ఎంతో తెలుసా? నెలకు కేవలం రూ. 6 వేల నుంచి మొదలు. టెన్త్, ఇంటర్ చదివిన వాళ్లను తెచ్చి టీచర్లుగా పెట్టేసి పిల్లల భవిష్యత్తుతో ఆడుకుంటున్నాడు. క్వాలిఫికేషన్ లేని టీచర్లతో క్లాసులు చెబుతూ..పేరెంట్స్ కళ్లల్లో మట్టి కొడుతున్నారు. ప్రతి ఏటా కోట్లు సంపాదిస్తూ స్కూల్ల మీద స్కూల్లు కడుతున్న ఈ సారుకు మాత్రం టీచర్లకు రూపాయి జీతం పెంచడానికి మాత్రం మనసొప్పదు.బీద, బిక్కి జనం రెక్కలు ముక్కలు చేసుకొని.. పిల్లలను బాగా చదివించాలని వస్తే.. ఇట్లాంటి విద్యా వ్యాపారులు అడ్డంగా దోచేస్తున్నారు. విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా నిద్ర లేచి, బాగ్ అంబర్‌పేటలోని నవ్య, నిత్య బోడుప్పల్ అన్నపూర్ణనగర్ లోని నిత్య ..ఈ మూడు స్కూళ్ల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పేరెంట్స్ డిమాండ్ చేస్తున్నారు.



# హన్మంతన్న బర్త్‌డే సంబురాలు..

### ఈ సారి కేబినెట్ హోదాతో మరింత జోష్!

### అంబర్‌పేటల మూడు రోజుల ముందే మొదలైన హడావుడి..

### పండుగలెక్క జేసేందుకు కాంగ్రెస్ శ్రేణుల సన్నాహాలు..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 13:**

మన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వి.హనుమంతన్న (వీహెచ్) పుట్టినరోజు సంబురాలు ఈ నెల 16న మస్తు ధూంధాంగా జరగబోతున్నాయి. ఈసారి అన్నకు కేబినెట్ హోదా దక్కడంతో కాంగ్రెస్ లీడర్లలో, కార్యకర్తల్లో కాస్తంత జోష్ ఎక్కువైంది. అందుకే, మూడు రోజుల ముందు నుంచే ఏర్పాట్లు గట్టిగా సురు చేసిన్రు. సామాజిక సేవా కార్యక్రమాలతో ఈ బర్త్ డేను పండుగలెక్క చేయడం కోసం డిసైడ్ అయ్యిండ్రు. ఈ ముచ్చట్లన్నిటిని కాంగ్రెస్ సీనియర్ లీడర్లు లక్ష్మణ్ యాదవ్, శంభుల శ్రీకాంత్ గౌడ్ ప్రెస్ మీట్ పెట్టి మరి పూసగుచ్చినట్టు చెప్పిన్రు...

మంగళవారం పొద్దుగాల 10 గంటల నుంచే రచ్చ రచ్చే!

ఈ నెల 16వ తేదీ (మంగళవారం) పొద్దుగాల 10 గంటల నుంచే బాగ్ అంబర్‌పేటలో ఉన్న హన్మంతన్న ఇంటి కాడ బర్త్‌డే వేడుకలు జాతరలెక్క సాగనున్నాయి. ఈ ప్రెస్ మీట్ల రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి రాజబోయిన లక్ష్మణ్ యాదవ్, పీసీసీ కార్యదర్శి శంబుల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. "మన హన్మంతన్న పుట్టినరోజు అంటేనే ఒక పండుగ. అందులోనూ ఈసారి కేబినెట్ హోదాతో అన్న పవరే వేరే లెవెల్‌లో ఉంది. అందుకే మన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ కుల సంఘాల పెద్దమనుషులు, అన్నదమ్ములు అంబర్ పేటకు తరలివచ్చి దీవెనలు అందించి ఈ పుట్టినరోజును విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చిన్రు. ఇంకేంది మరి.. మన హన్మంతన్న బర్త్‌డేకు అందరం పోదాం, ధూంధాం చేద్దాం!

# మోదీ సారు సరికొత్త రికార్డు..

### మైసమ్మ గుడిల బీజేపీ లీడర్ల స్పెషల్ పూజలు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 13:** మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారు ఖాతాలో ఇంకో గట్టి రికార్డు పడ్డది. ఎక్కడా బ్రేక్ లేకుండా, నిరంతరాయంగా ఎన్నో రోజుల నుంచి జనం కోసం పని చేస్తూ, సేవలు అందిస్తూ ఆయనొక చరిత్రాత్మక రికార్డును సొంతం చేసుకున్నారు. ఈ సంతోషంతోని బీజేపీ సీనియర్



లీడర్ చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇయ్యాల గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్‌ల ఉన్న శ్రీ మైసమ్మ దేవాలయంలో మోదీ సారు పేరు మీద, ఆయన గోత్రనామాలతోని పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. పూజలయినాక అందరికి నోళ్లు తీపి చేస్తూ మిఠాయిలు పంచిపెట్టిన్రు. మోదీ సారు నాయకత్వంలో మన దేశంలో అన్ని రంగాల్లో దూసుకుపోతున్నది. రాబోయే రోజుల్లో దేశాన్ని ఇంకా పెద్ద ఎత్తున అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని మైసమ్మ తల్లిని కోరుకున్నట్లు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ముచ్చటించారు. ఈ సంబురాల్లో శ్రీ మైసమ్మ దేవాలయ కమిటీ ప్రెసిడెంట్ యాదవ రెడ్డితో పాటు కాలనీ పెద్దమనుషులు కే శ్రీధర్, జి నాగభూషణం గుప్తా, కే లక్ష్మీకాంత్ గౌడ్, టి. నర్సింగ్ రావు, ఎన్ ప్రభాకర్ చారి నరసింహారెడ్డి, టీ నరేందర్ చారి, వీ రాజేష్, టి నాని శ్రీకాంత్ లతో పాటు మస్తు మంది కార్యకర్తలు, కాలనీ జనం హాజరయ్యారు.

# వానలపై సీఎం రేవంత్ రెడ్డి హై అలర్ట్..

### అధికారులకు అర్జెంట్‌గా ఆర్డర్లు..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 13:** రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతుండడంతో మన రేవంత్ రెడ్డి సర్కారు అధికారులను గట్టిగా అప్రమత్తం చేశారు. శనివారం నాడు జూబ్లీహిల్స్ లోని తన ఇంట్లనే వానల పరిస్థితిపై పెద్ద ఆఫీసర్లతో ఒక అర్జెంట్ మీటింగ్ పెట్టిన్రు. క్షేత్రస్థాయిలో పైసంతా ఇబ్బంది కలగకుండా తక్షణమే పనులు చేపట్టేందుకు ఆర్డర్లు వేశారు. ముఖ్యంగా హైదరాబాద్ సిటీ పరిధిలో 'హై అలర్ట్' ప్రకటిం



చాలని సీఎం సాబ్ సూచించారు. సర్కారులోని అన్ని శాఖలు కలిసికట్టుగా పని చేయడం, వాన దెబ్బకొట్టిన ఏరియాల్లో యుద్ధ ప్రాతిపదికన సాయం అందించాలని ఖరా ఖండిగా చెప్పారు. వాతావరణ శాఖ చెప్పే ముచ్చట్లను బట్టి ముందే ప్లాన్ చేసుకోవాలె. రోడ్లపై నీళ్లు నిలిచే చోట్ల, ఇబ్బంది ఉన్న ఏరియాల్లో ముందే స్పెషల్ టీమ్స్‌ను పెట్టాలని సీఎం ఆదేశించారు. మున్సిపల్, మున్సిపల్ పోలీస్ శాఖల వాళ్లు నిమిషం కూడా పక్కకు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, ఒకరికొకరు తోడుగా పని చేయాలని చెప్పారు. నీళ్లు మునిగే లోతట్టు ప్రాంతాలను ముందే గుర్తుపట్టి, అక్కడ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (విపత్తు నిర్వహణ) టీమ్స్‌ను రెడీగా ఉంచాలన్నారు. హైడ్రా , కరెంట్ శాఖ, వాటర్ బోర్డ్, మున్సిపల్, పోలీస్ శాఖలన్నీ కలిసికట్టుగా ఉంటాయి.. ట్రాఫిక్ మళ్లింపు, కరెంట్ పోతే వెంటనే తెప్పించడం లాంటి పనులు గబగబా చేయాలని సూచించారు. ఈ వానల రచ్చపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ లాంటి పెద్ద ఆఫీసర్లు స్వయంగా నిఘా పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా ఆర్డర్ వేసిండు.

# నా మీద కోపంతోని సిరిసిల్ల నేతన్నల పొట్ట కొట్టకురి

### సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ విజ్ఞప్తి!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 13:** "నా మీద ఏమన్నా కోపం ఉంటే నా మీద చూపెట్టుకోన్ని.. అంతేగాని సిరిసిల్ల నేతన్నల మీద ఆ కోపాన్ని చూపిస్తూ వాళ్ల పొట్ట కొట్టకండి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గట్టిగా వేడుకున్నారు. సిరిసిల్ల నేతన్నలకు ఇచ్చే బతుకమ్మ చీరల ఆర్డర్లను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని ఆయన తెలిపారు. ఇవే కాకుండా రైతుబంధుతో సహా ఎన్నో మంచి పథకాలను ఈ గవర్నమెంట్ రద్దు చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతుల దగ్గర ధాన్యం కొందామంటే కనీసం గన్నీ బ్యాగులు (గోనె సంచులు) కూడా లేవు. ఇక్కడున్న సంచిలన్నీ రాహుల్‌గాంధీకి పైసలు పంపించేందుకే ఢిల్లీకి తరలించిన్రని జనాలు అనుకుంటున్నారని కేటీఆర్ ఎద్దేవా చేసారు. వంద రోజుల్లోనే అన్ని హామీలు నెరవేరుస్తామని చెప్పి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం.. ఇన్ని రోజులైనా (900 రోజులైనా) ఒక్క పని కూడా సరిగ్గా చేయలేదని, దీనికి సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పి తీరాలని కేటీఆర్ గట్టిగా డిమాండ్ చేశారు.

# కోవర్ట్‌ల సంగతి తేలుస్తాం.. రేవంత్ అన్న స్వయంగా నిఘా పెట్టిండు: మహేశ్ గౌడ్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 13:** మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎలక్షన్లల్ల కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ రిజెక్ట్ కావడం మన తెలంగాణ కాంగ్రెస్‌ల పెద్ద దుమారమే లేపింది. మీనాక్షి మీద ఏదో కేసు ఉందనే ముచ్చటను మన తెలంగాణ కాంగ్రెస్ లీడరే అవతలి పార్టీకి లీక్ చేసిందని ఒక బీజేపీ లీడర్ బయటపెట్టడంతో కథ అడ్డం తిరిగింది. ఈ పంచాయితీపై టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ మస్తు గరం అంటే. ఈ మ్యాటర్‌ను ఢిల్లీ పెద్దలతో పాటు రాష్ట్ర లీడర్‌షిప్ కూడా మస్తు సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. అసలు నామినేషన్ ఎందుకు క్యాన్సిల్ అయింది, ఎక్కడ జరిగింది, దీని వెనుక ఉన్న గోబెల్స్ ఎవరు అనే విషయాలపై ఇప్పటికే లోపట విచారణ సురు అయిందని వెల్లడించారు.ఈ లీకుల



వ్యవహారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చూస్తున్నారు. ఎక్కడ బొక్క పడ్డది, దీని వెనక ఎవరి హస్తం ఉందనే దానిపై పైసంత వదలకుండా సమీక్షిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్‌లనే ఉంటూ.. కంచె చేను మేసినట్టు ప్రత్యర్థి పార్టీలకు లాభం చేకూర్చే ఆ కోవర్ట్‌ల ఆటలు సాగనియ్యమని, వాళ్లను త్వరలోనే పట్టుకుంటామని మహేశ్‌గౌడ్ గట్టిగా హెచ్చరించారు. "ఇక చూస్తూ ఊరుకునేది లేదు.. ఆ లీక్ వీరులు ఎవరో, గ్రీక్ వీరులు ఎవరో త్వరలోనే జనం ముందర నిలబెడతాం" అని కచ్చితంగా చెప్పారు

# బొగ్గు మాయం పంచాయితీ

### సీఎం రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి సారు బహిరంగ లేఖ!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 13:** సింగరేణి సంస్థ నడుస్తున్న అవకతవకల ముచ్చట ఇప్పుడు పెద్ద దుమారమే లేపుతోంది. రూ.1600 కోట్ల విలువైన బొగ్గు మాయమైపోయిందంటూ మీడియాలో వస్తున్న వార్తలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పంచాయితీపై మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయనొక బహిరంగ లేఖ రాశారు. సింగరేణిలో జరిగిన ఈ బొగ్గు మాయం విచారణపై ప్రభుత్వంతో సమగ్రంగా నిర్వహించాలని గట్టిగా డిమాండ్ చేసారు. మన రాష్ట్ర ప్రభుత్వమే సింగరేణి సంస్థకు ఏకంగా రూ.51,500 కోట్ల బకాయిలు పడిపోయాయి. ఇన్ని పైసలు సర్కారు ఇయ్యకపోవడం



వల్లే సింగరేణిపై పైసల ఒత్తిడి పెరిగి, సంస్థ నడవడమే భారంగా మారిందని. సింగరేణి లోపల భద్రత (సేఫ్గార్డ్స్), ఇంటర్నల్ కంట్రోల్ సిస్టమ్ ఎట్లా పని చేస్తున్నదో సీఎం సాబ్ ఒకసారి సమీక్షించాలని లేఖలో పేర్కొన్నారు. సంస్థ నమ్మకాన్ని, వెంటనే పారదర్శకతను, భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

## వారం రోజుల ఫ్రాన్స్, స్లోవేకియా పర్యటనకు ప్రధాని మోదీ



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 13:** ఐరోపా దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే దిశగా శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు బయలుదేరారు. వారం రోజుల పాటు ఫ్రాన్స్, స్లోవేకియాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో రెండు దేశాలతో ఉన్న వ్యూహాత్మక, ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా ఉంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్, స్లోవేకియా ప్రధాని రాబర్ట్ ఫికో ఆహ్వానం మేరు ఈ రెండు దేశాలు పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా మొదటిగా ప్రధాని మోదీ, ఫ్రాన్స్‌లోని నీస్ నగరాన్ని సందర్శించి అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్‌తో సమావేశం కానున్నారు. ఈ భేటీలో భారత్--ఫ్రాన్స్ సంబంధాల మొత్తం పరిధిని సమీక్షించనున్నారు. తన ప్రయాణానికి ముందు విడుదల చేసిన ప్రకటనలో మోదీ, ఫ్రాన్స్ భారత్ వ్యూహాత్మక దృష్టిలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య ఉన్న సంబంధాలు గతంలో మరింత బలపడినట్లు ఆయన తెలిపారు. ఇటీవల ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్?తో భారత్ పర్యటన చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఇరుదేశాలు 'స్పెషల్ గ్లోబల్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్' దశకు చేరుకున్నాయని ఆయన అన్నారు.






## వర్క్ ఫ్రమ్ బైక్..

### పని కడుపు నింపుకోవడానికి.. కడతేర్చుకునేందుకు కాదు..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 13:** సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ వీడియోపై హైదరాబాద్ పోలీస్ కమీషనర్ వీసీ సజ్జనార్ తీవ్రంగా స్పందించారు. రద్దీ రహదారిపై బైక్ నడుపుతూనే ల్యాప్‌టాప్‌లో పని చేస్తున్న ఓ యువకుడి వీడియో ప్రస్తుతం నెటిజన్లను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రయాణం చేస్తూనే ల్యాప్‌టాప్‌ను బైక్ ముందు భాగంలో ఉంచుకుని పని చేస్తున్న ఈ యువకుడి నిర్లక్ష్య వైఖరిపై సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. వైరల్ వీడియోను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసిన సజ్జనార్, "ప్రతి పనికీ ఒక పద్ధతి ఉంటుంది. కానీ ప్రాణాలను పణంగా పెట్టి ఇలా వర్క్ ఫ్రమ్ బైక్ చేయడం ఏమాత్రం సమంజసం కాదు" అని వ్యాఖ్యానించారు. ఉద్యోగ ఒత్తిడి, పనిభారం, సమయాభావం పేరుతో ఇలాంటి ప్రమాదకర చర్యలకు పాల్పడటం వల్ల తీవ్ర పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. రోడ్డు మీద ప్రయాణించే సమయంలో క్షణకాలం ఏకాగ్రత కోల్పోయినా ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సజ్జనార్ గుర్తు చేశారు. "రోడ్డుపై మీ దృష్టి ఒక్క క్షణం మరలినా అది మీ ప్రాణానికే కాదు, ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరం" అని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని, నిర్లక్ష్యపు ప్రవర్తన వల్ల అనేక కుటుంబాలు విషాదంలో మునిగిపోతున్నాయని తెలిపారు. "కడుపు నింపుకోవడానికి చేసే పని.. కడతేర్చేలా ఉండకూడదు" అంటూ సజ్జనార్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీశాయి. ఈ ఘటనపై నెటిజన్లు కూడా తీవ్రంగా స్పందిస్తూ, ఇలాంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రహదారి భద్రత అందరి బాధ్యత అని, ప్రయాణ సమయంలో పూర్తిగా డ్రైవింగ్‌పైనే దృష్టి సారించాలని సజ్జనార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




## ఆపరేషన్ సిందూర్ స్ఫూర్తిగా ముందుకు సాగాలి..

### యువ క్యాడెట్లకు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పిలుపు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 13:**
హైదరాబాద్‌లోని దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో నిర్వహించిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న క్యాడెట్లను ఉద్దేశించి ప్రసంగించారు. భారత వైమానిక దళంలో చేరబోతున్న యువ అధికారులకు అభినందనలు తెలియజేస్తూ దేశ రక్షణలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న 245 మంది క్యాడెట్లకు రాజ్‌నాథ్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వియత్నాంకు చెందిన విదేశీ క్యాడెట్లను కూడా ప్రత్యేకంగా అభినందించారు. భారత ఎయిర్‌ఫోర్స్ అకాడమీ విదేశీ విద్యార్థులకు సైతం శిక్షణ అందించడం దేశానికి గర్వకారణమని ఆయన అన్నారు. భారత వైమానిక దళ చరిత్రను ప్రస్తావిస్తూ.. 1947-48లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో ఎయిర్‌ఫోర్స్ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. అలాగే 1971 యుద్ధంలో కేవలం 13 రోజుల్లోనే విజయం సాధించడంలో భారత వైమానిక దళం పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. అలాంటి గొప్ప చరిత్ర కలిగిన ఎయిర్‌ఫోర్స్‌లో మీరు అడుగుపెడుతున్నారని క్యాడెట్లకు చెప్పారు. ప్రస్తుతం యుద్ధాల స్వరూపం పూర్తిగా మారిపోయిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక ఆయుధాలు, రాడార్లకు కూడా చిక్కకుండా దాడులు చేసే సాంకేతికత అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో క్షణాల్లో నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం సైనికాధికారులకు ఎంతో అవసరమని చెప్పారు. సరికొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని యువ అధికారులకు సూచించారు. ఇటీవల నిర్వహించిన "ఆపరేషన్ సిందూర్" సందర్భంగా భారత వైమానిక దళం ప్రదర్శించిన ధైర్యసాహసాలు, తెగువను ఆదర్శంగా తీసుకోవాలని రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు.



## ఆలయాల అభివృద్ధికి రూ.2,216 కోట్లు..

## భట్టి కీలక ప్రకటన

**ఇయ్యాల్టి న్యూస్, మంచిర్యాల, జూన్ 13:** కేవలం దైవభక్తి కోసమే కాకుండా, సమాజంలో మార్పు కోసం విద్యకు, రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లాలోని ప్రసిద్ధ గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కలిసి ఘనంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారంతా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విద్య ద్వారా మాత్రమే సమాజంలో ఉన్నతమైన మార్పులు తీసుకురావచ్చని తాము గట్టిగా నమ్ముతున్నట్లు చెప్పారు. గతంలో రేవంత్ రెడ్డి చేపట్టిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన పిప్పిరి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి గూడెం ఆలయ అభివృద్ధికి నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాట ఇచ్చిన కేవలం 37 రోజుల్లోనే నిధులు మంజూరు చేసి, ఈ రోజు భూమి పూజ చేసుకోవడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని రూ. 70 కోట్లతో అద్భుతంగా అభివృద్ధి చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు.




## భారత సైన్యానికి కొత్త చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 13:**
భారత సైన్యానికి కొత్త ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆయన వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జూన్ 30న కొత్త ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అదే రోజు పదవీ విరమణ చేయనున్నారు. దీంతో ధీరజ్ సేథ్ భారత సైన్యానికి తదుపరి అధిపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సేథ్ నేషనల్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొందారు. 1986 డిసెంబర్‌లో ఆర్మర్డ్ కార్ప్స్‌లో అధికారిగా సైన్యంలో చేరారు. దాదాపు 40 ఏళ్లకు పైగా సాగిన సైనిక జీవితంలో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఎడారి ప్రాంతాల్లో ఆర్మర్డ్ రెజిమెంట్‌కు నాయకత్వం వహించిన ధీరజ్ సేథ్, పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో ఆర్మ్‌డ్ బ్రిగేడ్‌కు కమాండర్‌గా పనిచేశారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను పర్యవేక్షించే దళాలకు కూడా నాయకత్వం అందించారు. లెఫ్టినెంట్ జనరల్ హోదాలో భారత సైన్యంలో అత్యంత కీలకమైన స్ట్రైక్ ఫార్మేషన్లలో ఒకటైన సుదర్శన్ చక్ర కార్ప్స్‌కు కమాండర్‌గా వ్యవహరించారు. ఢిల్లీ ప్రాంత జనరల్ ఆఫీసర్ ఇన్ కమాండింగ్‌గా కూడా పనిచేశారు.

ఈ సమయంలో దేశీయ, అంతర్జాతీయ సైనిక కార్యక్రమాల సమన్వయం బాధ్యతలు నిర్వర్తించారు.

## యుద్ధాన్ని ముగించేందుకు సమయం ఆసన్నమైంది మిత్రమా!: నెతన్యాహుతో ట్రంప్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 13:** ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు త్వరలోనే తెరపడే అవకాశం కనిపిస్తోంది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో శాంతి ఒప్పందం కేవలం మరికొన్ని రోజుల్లోనే కుదిరే అవకాశముందని ఆయనకు తెలిపినట్లు యాక్సియోస్ కథనం వెల్లడించింది. "ఇది మంచి ఒప్పందం.. యుద్ధాన్ని ముగించే సమయం వచ్చేసింది" అని నెతన్యాహుకు ట్రంప్ చెప్పినట్లు సమాచారం. అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయని ఇరు దేశాల అధికారులు చెబుతున్నారు. గతంలో ఇరాన్‌లో పాలన మార్పే లక్ష్యమని వాదించిన నెతన్యాహు.. ఇప్పుడు ట్రంప్ ముందుకు తీసుకెళుతున్న ఒప్పందాన్ని అడ్డుకోలేమనే అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇరాన్ అణు కార్యక్రమంపై ఇజ్రాయెల్ ఆందోళనలను ఒప్పందంలో పరిగణనలోకి తీసుకుంటారని ట్రంప్‌పై తనకు నమ్మకం ఉందని ఆయన చెప్పినట్లు అధికారులు వెల్లడించారు. అయితే ప్రతిపాదిత ఒప్పందంపై ఇజ్రాయెల్ పూర్తిగా సంతృప్తిగా లేదని సమాచారం. ఆంక్షల సడలింపుతో ఇరాన్ చమురు విక్రయాలు పెంచుకొని ఆర్థికంగా బలపడొచ్చని, అదే



సమయంలో అణు కార్యక్రమాన్ని పూర్తిగా నిలిపివేయకపోవచ్చని ఇజ్రాయెల్ వర్గాలు భావిస్తున్నాయి. ఆ దేశ రక్షణ మంత్రి కాట్జ్ మాట్లాడుతూ.. అమెరికా తన ప్రయోజనాల దృష్ట్యా ఒప్పందం కుదుర్చుకుంటున్నప్పటికీ ఇరాన్ అణు కార్యక్రమం, క్షిపణులు, అనుబంధ తీవ్రవాద సంస్థల విషయంలో తమ భద్రతా ఆందోళనలు కాపాడాలని ఆశిస్తున్నామని చెప్పారు.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వాంగ్మూలం నమోదు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 13:**
తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఈరోజు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసానికి వెళ్లి ఆయన వాంగ్మూలాన్ని అధికారికంగా నమోదు చేసింది.2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సిట్ విస్తృత స్థాయిలో దర్యాప్తు చేపడుతోంది. ప్రాథమిక విచారణలో అప్పట్లో ఖమ్మం రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన తుమ్మల నాగేశ్వరరావు కూడా ట్యాపింగ్‌కు గురైన వారిలో ఒకరని గుర్తించినట్లు సమాచారం. కొందరు ఇంటెలిజెన్స్ అధికారులు ఆయన ఫోన్‌ను అక్రమంగా ట్యాప్ చేయడంతో పాటు, ఆయన కదలికలను ట్రాక్ చేసి వ్యక్తిగత సంభాషణలను పర్యవేక్షించినట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది.మంత్రి నివాసంలో జరిగిన విచారణ సందర్భంగా ఆయన ఫోన్ కాల్స్, లొకేషన్ డేటా, వ్యక్తిగత కమ్యూనికేషన్లపై జరిగిన నిఘాకు సంబంధించి సిట్ అధికారులు పలు వివరాలు సేకరించారు. బాధితుడిగా తుమ్మల ఇచ్చిన వాంగ్మూలం కేసు దర్యాప్తులో కీలక ఆధారంగా మారే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.ఇప్పటికే ఈ కేసులో గత ప్రభుత్వానికి చెందిన పలువురు సీనియర్ అధికారులు న్యాయపరమైన కస్టడీలో ఉన్నారు. తాజాగా మంత్రి తుమ్మల వాంగ్మూలం నమోదు కావడంతో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరోసారి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సిట్ దర్యాప్తు వేగవంతం కావడంతో రానున్న రోజుల్లో మరికొంతమంది రాజకీయ నాయకులు, అధికారులకు నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

### డ్రైవర్‌గా మారిన సీఎం..

## 130 కిలోమీటర్లు డ్రైవ్ చేసిన విజయ్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 13:** తమిళనాడు రాజకీయాల్లో సంచలన విజయం సాధించి, ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన కోలీవుడ్ స్టార్ విజయ్ తనదైన స్టైల్‌తో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. పరిపాలన చేపట్టిన కొన్ని రోజులకే తన అసాధారణమైన శైలితో వార్తల్లో



నిలుస్తున్నారు. తాజాగా నిన్న ఆయన కర్ణాటకలోని ప్రముఖ కొల్లూరు మూకాంబిక అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. అయితే, అక్కడ దర్శనం ముగించుకున్న తర్వాత ఆయన చేసిన ఒక పని ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. గుడి నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు దాదాపు 130 కిలోమీటర్ల మేర తన కారును ఆయనే స్వయంగా డ్రైవ్ చేసుకుంటూ వెళ్లారు. కొల్లూరు మూకాంబిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం విజయ్.. అమ్మవారికి 1.6 కేజీల బరువున్న భారీ వెండి ఖడ్గాన్ని కానుకగా సమర్పించారు. దాంతో పాటు పట్టుచీర, పండ్లు, పూజా సామగ్రిని అందజేశారు. దర్శనం ముగిసిన వెంటనే తన కాన్వాయ్‌లోని కారు డ్రైవింగ్ సీట్లో ఆయనే కూర్చుని ప్రయాణాన్ని ప్రారంభించారు. దారిలో ఒక టోల్ గేట్ వద్ద అభిమానులు ఆయనను గుర్తుపట్టి కేకలు వేయగా.. విజయ్ ఎంతో వినమ్రంగా స్టీరింగ్ పట్టుకునే నవ్వుతూ చేతులూపారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట విపరీతంగా వైరల్ అవుతోంది.

## కుప్పకూలిన భారత వాయుసేన ఏఎన్-32 విమానం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 13:**
అసోంలోని జోర్హాట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో శనివారం భారత



వాయుసేనకు చెందిన ఏఎన్-32 రవాణా విమానం ప్రమాదానికి గురైంది. ల్యాండింగ్ కోసం ప్రయత్నిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి.వాయుసేనకు చెందిన ఈ కార్గో విమానం జోర్హాట్‌లోని వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగిన రౌరియా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ పరిధిలోనే కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంలో పైలట్ మృతి చెందినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై అధికారిక నిర్ధారణ ఇంకా వెలువడలేదు. విమానంలో మొత్తం ఎంతమంది సిబ్బంది ఉన్నారన్న వివరాలు కూడా తెలియరాలేదు.

ఈ ఘటనపై భారత వాయుసేన స్పందించింది. సరుకుల రవాణాకు ఉపయోగించే ఏఎన్-32 విమానం ల్యాండింగ్ సమయంలో ప్రమాదానికి గురైందని వెల్లడించింది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, ప్రమాదానికి గల కారణాలను గుర్తించేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపింది. ఈశాన్య భారత్‌లో కీలక వాయుసేన స్థావరంగా ఉన్న జోర్హాట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ ప్రాంతీయ వైమానిక కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషిస్తోంది.

## స్కూల్ టాయిలెట్‌లో విద్యార్థిని ప్రసవం.. కిటికీలోంచి విసిరేయడంతో పసికందు మృతి

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 13:** కర్ణాటకలోని ఓ పాఠశాలలో దారుణం వెలుగుచూసింది. తొమ్మిదో తరగతి చదువుతున్న ఓ బాలిక, పాఠశాలలోని మరుగుదొడ్డిలో? ప్రసవించింది. ఆపై తనకు పుట్టిన ఆడబిడ్డను కిటికీలోంచి విసిరేసింది. దీనితో ఆ పసికందు అక్కడికక్కడే మరణించింది. ఈ విషాధ ఘటన ఉత్తర కన్నడ జిల్లా, శిరసి తాలూకాలోని ఒక ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం జరిగింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, "ఉదయం తరగతులు ప్రారంభం కాకముందే ఆ విద్యార్థిని మరుగుదొడ్డిలో ప్రసవించింది. తర్వాత ఆ బిడ్డను మరుగుదొడ్డి కిటికీ గుండా బయటకు విసిరేసింది. పాఠశాల వెనుకవైపు శుభ్రం చేయడానికి అక్కడి పనివాళ్లు వెళ్లినప్పుడు ఆ పసికందు మృతదేహం కనిపించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీనితో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పోలీసులకు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖకు, రెవెన్యూ శాఖకు సమాచారం అందించారు. అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని సదరు బాలిక నుంచి వివరాలు



సేకరించారు. అయితే తనకు గర్భం రావడానికి ఒక దగ్గరి బంధువు కారణమని ఆ బాలిక చెప్పింది........

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# రాత్రికి రాత్రే కోటీశ్వరులుగా భారత టెక్కీలు!

## మస్క్ 'స్పేస్‌ఎక్స్' తెస్తున్న లక్ మామూలుగా లేదుగా..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 13:** ఎలాన్ మాస్క్‌కు చెందిన 'స్పేస్‌ఎక్స్' నాస్‌డాక్‌లో అడుగుపెట్టింది. ₹135 ఐపీఓ ధరతో తాజా 11% లాభంతో ₹150 వద్ద ట్రేడింగ్ ప్రదర్శన. కంపెనీ మార్కెట్ విలువ ₹2.2 ట్రిలియన్లకు చేరింది. ఈ సక్సెస్‌తో ఎలాన్ మాస్క్ ఆస్తి 1 ట్రిలియన్ డాలర్లు దాటింది. ప్రపంచ చరిత్రలోనే మొట్టమొదటి ట్రిలియనీర్‌గా మాస్క్ రికార్డు సృష్టించారు. మాస్క్‌కు చెందిన ఏఐఐ సంస్థ AIని స్పేస్‌ఎక్స్ కొనుగోలు చేసింది. దీనివల్ల xAIలో కీలక పదవుల్లో ఉన్న ముగ్గురు భారతీయ ఇంజినీర్లు– దేవేంద్ర చాప్లోట్, అమన్ మదన్, ఆదిత్య గుప్తా ల వద్ద ఉన్న షేర్లు ఇప్పుడు అత్యంత విలువైన స్పేస్‌ఎక్స్ షేర్లుగా మారాయి. కంపెనీలో టాప్ పొజిషన్లలో ఉన్న ఈ ముగ్గురి ఆస్తుల విలువ భవిష్యత్తులో వందల కోట్ల రూపాయలకు చేరనుంది. స్పేస్‌ఎక్స్ సక్సెస్‌లో భారతీయ మేధావులు భాగం కావడం విశేషం.








# ఆకుపచ్చ స్టైలిష్ డ్రెస్‌లో ..అరాచకం సృష్టిస్తున్న దిశా పటాని

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 13:** మోస్ట్ హాటెస్ట్ బ్యూటీ దిశా పటాని గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈ బ్యూటీ వరుణ్ తేజ్ హీరోగా, పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'లోఫర్' చిత్రంతో వెండితెరకు పరిచయమైంది.ఆ తర్వాత 'ఎంఎస్ ధోని: ది అన్‌టోల్డ్ స్టోరీ' చిత్రంతో హిందీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది.

ఈ మూవీ తర్వాత ఈమె ఎక్కువ శాతం బాలీవుడ్ చిత్రాల్లో నటించడానికి ప్రాధాన్యత ఇస్తోంది.కొంతకాలం క్రితం ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'కల్కి 2898ఏడీ' అనే తెలుగు చిత్రంలో కూడా కీలక పాత్రలో నటించింది. ఇకపోతే ఈ ముద్దుగుమ్మ సినిమాల్లోనే, బయట ఎక్కడ అవకాశం దొరికినా తన అందాలను స్టైలిష్‌గా ఇలా ప్రదర్శిస్తూ ఉంటుంది.




# అనన్య నాగళ్ల అందాల ఆరబోత.. తగ్గేదేలే అంటోన్న తెలుగు అమ్మాయి..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 13:** అనన్య నాగళ్ల తెలుగులో చేనేత కార్మికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన చిత్రం 'మల్లేశం' చిత్రం ద్వారా హీరోయిన్‌గా పరిచయమైంది. ఇక ఆ తర్వాత ఇటీవల వచ్చిన వకీల్ సాబ్ సినిమాలో నటించి మరింత పాపులర్ అయ్యింది.తాజాగా ఆమె అందాలు ఆరబోస్తూ ఇలా ఫోటోలు షేర్ చేసింది.

# చంకీల డ్రెస్‌లో నడుమందాలతో.. హీట్ పెంచుతున్న శృతిహాసన్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 13:** కెరీర్ ప్రారంభంలో వరుస అపజయాలను ఎదుర్కొని 'ఐరన్ లెగ్ బ్యూటీ'అనే ట్యాగ్‌ను ఎదుర్కొన్న శృతిహాసన్, ఆ తర్వాత ఒక్క సినిమాతో



తన రేంజ్‌ను పూర్తిగా మార్చుకుంది.తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో కొన్ని స్టన్నింగ్ ఫోటోలను షేర్ చేసిన శృతి, వైట్ కలర్ చంకీలు పొదిగిన స్టైలిష్ డ్రెస్‌లో గ్లామర్ టచ్ ఇచ్చింది. ట్రెండీ అవుట్‌ఫిట్‌కు మ్యాచ్ అయ్యే ఇయర్ రింగ్స్, ముఖంపై పడేలా వదిలిన కురులతో మరింత స్టైలిష్‌గా కనిపించింది.

# కారుపై పడ్డ కొమ్మలు తీస్తుండగా కరెంట్ షాక్..

## తండ్రి, కూతురు మృతి.. తల్లి పరిస్థితి సీరియస్..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 13:** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టెలికాం కాలనీలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు ఇంటి ముందు పార్క్ చేసిన కారుపై చెట్టు కొమ్మలు విరిగి పడ్డాయి. వాటిని తొలగించే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి తండ్రి సందీప్(44), కూతురు రితిక(16) మృతి చెందారు. స్థానికుల వివరాల ప్రకారం.. కారుపై పడిన చెట్టు కొమ్మలను తొలగిస్తుండగా వాటికి సమీపంలోని విద్యుత్ తీగలు తగిలి ఉండటంతో ఒక్కసారిగా కరెంట్ ప్రవహించింది. ఈ ప్రమాదంలో రితిక విద్యుత్ షాక్‌కు గురికాగా, ఆమెను రక్షించే ప్రయత్నంలో తండ్రి సందీప్‌కు కూడా విద్యుత్ షాక్ తగిలింది. దీంతో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అదే సమయంలో సహాయం చేసేందుకు వెళ్లిన సందీప్ భార్య శ్వేత(40)కు కూడా విద్యుత్ షాక్ తగలడంతో తీవ్రంగా గాయపడింది. ఆమెను కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే సమీప ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న అల్వాల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# ఎన్టీఆర్ హైట్‌పై సినిమాటోగ్రాఫర్ సంచలన వ్యాఖ్యలు.. అందుకే 'దేవర'లో అలా..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 13:** ఇటీవల సోషల్ మీడియాలో ఒక హీరో ఫ్యాన్స్ ఇంకో హీరోని ట్రోల్ చేయడం మరీ ఎక్కువైంది. ఎన్టీఆర్ విషయంలో హైట్‌ని కూడా ప్రస్తావిస్తూ కొంతమంది ట్రోల్ చేస్తారు.

అయితే ఇటీవల దేవర సినిమాలో తమ హీరో ఎన్టీఆర్‌ని కొన్ని చోట్ల హైట్ తక్కువగా కనిపించేలా చూపించారని ఎన్టీఆర్ ఫ్యాన్స్ స్టార్ సినిమాటోగ్రాఫర్ రత్నవేలుని ట్రోల్ చేసారు.తాజాగా పెద్ది సక్సెస్ ప్రమోషన్స్‌లో భాగంగా రత్నవేలు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో దీనిపై స్పందించారు. హోస్ట్ ఈ సినిమాలో చరణ్ బాడీని అంత పవర్ ఫుల్ గా చూపించడానికి మీరు తీసుకున్న టెక్నిక్స్ ఏంటి అని అడిగారు. దాంతో రత్నవేలు పెద్ది గురించి చెప్తూనే దేవర గురించి మాట్లాడటంతో ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. రత్నవేలు మాట్లాడుతూ..

చరణ్‌కి ఏ యాంగిల్, ఏ ప్రొఫైల్ పెట్టాలి నాకు తెలుసు. అతనితో ఎప్పట్నుంచో పనిచేస్తున్నా కాబట్టి. అలాగే హీరోని ఎలా చూపించాలి అనేది ఎడిటింగ్ లో కూడా ఉంటుంది. టామ్ క్రూజ్ కూడా కొంచెం హైట్ తక్కువ ఉంటారు కానీ సినిమాటోగ్రఫీలో మేనేజ్ చేస్తారు. దేవర సినిమాలో నేను మంచి యాంగిల్స్ పెట్టి చూపించే ప్రయత్నం చేశాను. వైడ్ యాంగిల్స్‌లో సీన్ చూపించేటప్పుడు హీరో కంటే ఎక్కువ పొడవు ఉన్నవాళ్లు పక్కన ఉంటే హీరో పొట్టిగా కనిపిస్తాడు.



# మీరేం మనుషులురా.. 20 రూపాల కోసం చిల్లర గొడవ..

## కాపాడడానికి వెళ్తే కొట్టి చంపేశారు..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 13:** కేవలం 20 రూపాయల చిల్లర విషయంలో తలెత్తిన వివాదం ఒకరి ప్రాణాన్ని బలితీసుకుంది. గొడవను ఆపడానికి వెళ్లిన ఓ అమాయకుడు మద్యం మత్తులో ఉన్న యువకుల దాడిలో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన అనంతపురం పట్టణంలో తీవ్ర కలకలం సృష్టించింది. అనంతపురం పట్టణ పరిధిలోని పాపంపేట వద్ద శేఖర్ అనే వ్యక్తి కూరగాయల దుకాణం నడుపుకుంటున్నాడు. కాగా మద్యం మత్తులో ఉన్న ఇద్దరు యువకులు ఆ దుకాణానికి వచ్చి కూరగాయలు కొనుగోలు చేశారు. వారు కొన్న కూరగాయల బిల్లు 120 రూపాయలు అయింది. అయితే ఆ యువకులు వంద రూపాయలు మాత్రమే ఇచ్చి, మిగిలిన 20 రూపాయల చిల్లర తమ వద్ద లేదంటూ అక్కడి నుంచి వెళ్లబోయారు. బాకీ ఉన్న 20 రూపాయలు ఇవ్వాలని కూరగాయల వ్యాపారి శేఖర్ వారిని గట్టిగా అడిగాడు. దీంతో ఆగ్రహానికి గురైన ఆ ఇద్దరు యువకులు మద్యం మత్తులో శేఖర్‌తో తీవ్రస్థాయిలో ఘర్షణకు దిగారు. కూరగాయల వ్యాపారి శేఖర్‌పై యువకులు దాడికి దిగడం గమనించిన పక్కనే ఉన్న టీ స్టాల్ యజమాని చంద్ర, గొడవను సర్దిచెప్పడానికి మధ్యలోకి వచ్చాడు. ఇరుపక్షాలను శాంతింపజేసేందుకు ప్రయత్నించాడు. అయితే అప్పటికే మద్యం మత్తులో ఊగిపోతున్న ఆ ఇద్దరు యువకులు.. తమ గొడవకు అడ్డొచ్చాడనే కోపంతో చంద్రపై విరుచుకుపడ్డారు. యువకుల్లో ఒకడు చంద్ర ఛాతిపై బలంగా, గట్టిగా గుద్దాడు. ఆ దెబ్బకు చంద్ర ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. తీవ్రమైన గుండె దెబ్బ కారణంగా చంద్ర అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.





# దేవకన్యలా మెరిపోతూ పాయల్ రాజ్‌పుత్.. ఫోటోలు వైరల్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 13:** నటి పాయల్ రాజ్‌పుత్ లేటెస్టుగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు దేవకన్యలా ఉందని కామెంట్లు చేస్తున్నారు.

# వారెవ్వా.. బిల్డింగ్ పైనుంచి పడిపోతున్న చిన్నారి.. గాల్లోనే ఎలా పట్టుకున్నారంటే...?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 13:** సినిమాను తలపించేలా జరిగిన ఓ ఘోర ప్రమాదం.. ఒక భారతీయుడి సమయస్ఫూర్తి, ప్రాణాలకు తెగించిన సాహసం వల్ల సుఖాంతమైంది. లండన్‌లోని ఇల్‌ఫోర్డ్ హైరోడ్డులో ఒక భవనం పైనుంచి కిందపడిపోతున్న మూడేళ్ల చిన్నారిని, ఒక భారతీయ యువకుడు పోలీస్ కానిస్టేబుల్‌తో కలిసి అద్భుతంగా క్యాచ్ పట్టి ప్రాణాలు కాపాడాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

లండన్‌లోని ఇల్‌ఫోర్డ్‌లో ఓ పాన్‌బ్రోకర్ షాప్ పైనున్న ఫ్లాట్ కిటికీ సజ్జపైకి ఒక మూడేళ్ల చిన్నారి ఎలాగోలా చేరుకుంది. అక్కడ పట్టుతప్పి కింద పడిపోయే స్థితిలో.. దాదాపు తొమ్మిది నిమిషాల పాటు ఆ చిన్నారి ఆ కిటికీ అంచును పట్టుకుని వేలాడుతూ కనిపించింది. కింద ఉన్న జనం భయంతో కేకలు వేయడం ప్రారంభించారు. స్థానిక పోలీసులు అక్కడికి చేరుకుని, ఒక ఆఫీసర్ ఆ చిన్నారి కింద ఉన్న సజ్జపైకి ఎక్కినా.. ఆ పాపను అందుకోవడం సాధ్యం కాలేదు. ఆ సమయంలో అక్కడే నివసిస్తున్న భారతీయ రెస్టారెంట్ మేనేజర్ మహ్మద్ జెసిల్ ఆ దృశ్యాన్ని చూశాడు. ఐదు నెలల కవల పిల్లలకు తండ్రి అయిన జెసిల్.. ఒక తండ్రిగా ఆ పాపను చూసి తట్టుకోలేకపోయాడు. ఏమాత్రం ఆలోచించకుండా, ప్రాణాలకు తెగించి బిల్డింగ్ పైకి పరుగెత్తాడు. ఆ పాప పట్టు సడలిపోతున్న క్షణంలో.. జెసిల్, అక్కడ ఉన్న పోలీస్ ఆఫీసర్ సరిగ్గా ఆ చిన్నారి కింద పొజిషన్ తీసుకుని.. పడిపోతున్న పాపను పట్టుకున్నారు. పక్కనే ఉన్న పోలీస్ ఆఫీసర్ వారిద్దరూ కిందపడకుండా బ్యాలెన్స్ చేశాడు. దీంతో ఆ చిన్నారికి చిన్న గీత కూడా పడకుండా ప్రాణాలు దక్కాయి. ఆ వెంటనే ఆ పాప జెసిల్‌ను గట్టిగా హగ్ చేసుకుంది.




# పవన్ కళ్యాణ్‌తో వివాదం.. 19 ఏళ్ళ తర్వాత స్పందించిన మోహన్ బాబు.. ఏమన్నారంటే

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 13:** మోహన్ బాబు –పవన్ కళ్యాణ్ మధ్య 2007 టాలీవుడ్ వజ్రోత్సవాలు జరిగినప్పుడు చిన్న వివాదం జరిగిన సంగతి తెలిసిందే. మోహన్ బాబు స్టేజిపై చేసిన పలు వ్యాఖ్యలకు పవన్ కళ్యాణ్.. తమ్ముడూ మోహన్ బాబు అంటూ కౌంటర్ ఇచ్చారు. ఆ తర్వాత వీరిద్దరూ కలిసి ఒక్కసారి కూడా కనిపించలేదు. ఒకరి గురించి ఒకరు కూడా పెద్దగా మాట్లాడలేదు. తాజాగా మోహన్ బాబు ఓ యూట్యూబ్ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పవన్ కళ్యాణ్ గురించి ప్రశ్నించగా ఆయన ఆసక్తికర సమాధానాలు ఇచ్చారు. వీటికి మోహన్ బాబు సమాధానమిస్తూ.. ఏమో నాకు పెద్దగా తెలియదు. ఆయనకు పేద ప్రజలపై బహుశా కన్సర్న్ ఉండొచ్చు. అతని మీద అయితే నాకు చెడు అభిప్రాయం లేదు. వజ్రోత్సవాల సమయంలో జరిగింది నాకు గుర్తులేదు. ఆ తర్వాత కొన్నిసార్లు కలిసాము. కనిపిస్తే మామూలుగానే మాట్లాడుకుంటాం. అందులో డౌట్ లేదు. నేను విలన్‌గా నటించడానికి రెడీగా ఉన్నాను. పవన్ కళ్యాణ్ తోనే కాదు ఎవరితో అయినా నటిస్తాను. నేను నటుడ్ని ఏ పాత్ర అయినా చేస్తాను అని అన్నారు. మోహన్ బాబు ప్రస్తుతం నాని ప్యారడైజ్, అజయ్ భూపతి శ్రీనివాస మంగాపురం సినిమాల్లో పవర్ ఫుల్ నెగిటివ్ రోల్స్ చేస్తున్నారు.

